ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 03 మార్చి, 2026 | పేజీలు : 08

# నల్ల పోచమ్మ గుడిలో చోరీ కలకలం

### విగ్రహం ధ్వంసం,
### బంగారు-వెండి నగలు అపహరణ!



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని వర్షకొండ గ్రామంలో ఉన్న నల్ల పోచమ్మ గుడిలో చోరీ ఘటన కలకలం రేపింది. పోలీసులు గురువారం తెలిపిన వివరాల మేరకు గత నెల 29న ఎప్పటి మాదిరిగానే ఆలయ నిర్వాహకురాలు తాండ్రపెద్దు గుడిలో పూజలు ముగించుకొని గుడి తలుపులకు తాళం వేసి వెళ్ళింది. తిరిగి ఈనెల2న గుడిలో పూజ కోసం గుడి దగ్గరికి వెళ్ళగా గుడి తలుపులు పగిలి ఉండటాన్ని గమనించిన తాండ్రపెద్దు గుడి లోపలికి వెళ్లి చూడడంతో నల్ల పోచమ్మ దేవత విగ్రహము కొంతవరకు ధ్వంసం కాగా విగ్రహం పైన ఉన్న బంగారు, వెండి నగలు గు ర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించింది. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆమె ఫిర్యాదు చేసింది అని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. తలుపులు తెరిచి చూడగా తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తాండ్ర పెద్దు భర్త కర్రన్న, ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ నవీన్ తెలిపారు. ఈ సంఘటనతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ, దేవాలయాల భద్రతపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్ 2026 లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా గురువారం జిల్లా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 14 మండలాల నుంచి 22 మంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, విద్యార్థులకు తెలుగు ఆంగ్లం ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం కథలు చెప్పడం వంటి అంశాలలో పోటీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.రీడింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రీడింగ్ కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించాలని వినూత్నంగా ఆలోచించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఉండాలని అప్పుడే వారు మంచి విజయాలు సాధిస్తారని కలెక్టర్ సూచించారు. సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు జ్ఞాపికలు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ జిల్లా రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి
### అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్లో మార్కెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కలెక్టర్ బి. సత్యప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో జిల్లాలో మొట్టమొదటిసారిగా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, జిల్లాలో మరిన్ని కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వము క్వింటాలుకు అందిస్తున్న 2400 రూపాయల మద్దతు ధరను పొందాలని రైతులకు మంత్రి సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మార్కెట్ ఆవరణలోసిసి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడానికి ఒక కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసే విధంగా చూడాలని మంత్రికి వారు వినతి పత్రం అందజేయగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ సానుకూలంగా స్పందించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ ఆవరణలో ధాన్యాన్ని పోయడానికి సిసిప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడానికి తప్పకుండా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే మల్లాపూర్, మెట్పల్లి, కోరుట్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకుందామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓనరసింహారావు, తహసీల్దార్ వరప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, మార్కెడ్ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం



### కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్ అన్నారు.గురువారం ప్రజా ప్రలన.ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్,మోచి గల్లిలో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని,ప్రజలంతా ఆ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.క్రమం తప్పకుండా నిర్ణిత వ్యవధిలోపు వార్డు సభలు ఏర్పాటు నిర్వహించి స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలన్ని అర్హులైన వారందరూ పొందాలని చెప్పారు.గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు.స్థానిక ప్రజలు వివిధ పథకాల రూపంలో పొందిన లబ్ది వివరాలు చదివి వినిపించారు.ప్రజాపలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవలి జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడానికి గాను విశిష్ట కృషి చేసిన కలెక్టర్‌ను మన్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య,గణేష్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,స్థానిక ప్రజలు,ఇతర అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికే రోల్ మోడల్

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రా మంలో, వేములవాడ పట్టణం లోని 2 5వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్ర భుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని, తెలంగాణ రాష్ట్రం నేడు దే శానికే రోల్ మోడల్‌గా మారిందని కొనియాడారు. జూన్ 2 నుండి రాష్ట్రం లోని 1 కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల జీ విత బీమా కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. గత ప దేళ్లలో నిలిచిపోయిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పునరుద్ధరించామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంద ని స్పష్టం చేశారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ.. చెక్కపల్లి కంచు కుంటలోకి రెండు రోజుల్లో నీరు విడుదల చేస్తామని,అలాగే చెక్కపల్లివట్టేముల రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికికృషి చేస్తామనిఆయన పేర్కొన్నారు.పలువురు ప్రజా ప్ర తినిధులు,కాంగ్రెస్‌నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెరుక సంఘం జిల్లా యూత్ సెక్రటరీగా పయ్యావుల మహేశ్

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా పెరుక సంఘం యూత్ సెక్రటరీగా పయ్యావుల మహేశ్ ను జగిత్యాల జిల్లా పెరుక సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పయ్యావుల మహేశ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పెరుక సంఘం యూత్ సెక్రటరీగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు బుచన్న, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొడ్డు లక్ష్మణ్, బూసి గంగాసాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులకు మర్రి మహేశ్, జిల్లా పేరుక కుల బంధువులకు, సోదరులకు, నాతోటి కార్యవర్గ సభ్యులకు పేరుక సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని పయ్యావుల మహేశ్ తెలిపారు.

# నిరుపేద మహిళ వివాహానికి 'అమ్మా' చారిటబుల్ ట్రస్ట్ చేయూత

ప్రజాపక్షం /మెట్‌పల్లి :మెట్‌పల్లి పట్టణం లోని రేగుంట ప్రాంతానికి చెందిన బక్కురి విష్ణుప్రియ వివాహానికి అమ్మా చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించింది. తండ్రిని కోల్పోయి పేదరికంతో బాధపడుతున్న విష్ణుప్రియ పరిస్థితిని స్థానిక ప్రజలు ట్రస్ట్ దృష్టికి తీసుకువెళ్లడంతో వారు ముందుకు వచ్చారు .వివాహం సందర్భంగా సుమారు 120 మందికి సరిపడా బియ్యం,కూరగాయలు, నూనె తదితర అవసరమైన సరుకులతో పాటు పెళ్లి కూతురికి పట్టు చీరను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల, అమ్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్,జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, పురాణం రాజేందర్,తారి రాజశేఖర్, కోలా గంగారెడ్డి, పుదారి నాగరాజ్,బాల్క రాకేశ్,అశోక్ గుడికందుల,పుదారి చిన్న నర్సయ్య గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్, వన మహోత్సవంపై విద్యార్థులకు అవగహన



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రోజున జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి కాళిందిని విద్యార్థులకు స్వచ్ఛభారత్ కార్యక్రమం వనమహోత్సవం (హరితహారం) గురించి అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మదర్ థెరిస్సా కాలేజ్ డైరెక్టర్ అడవల్లి నవత విద్యార్థులకు స్వచ్ఛభారత్ ద్వారా పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అలాగే వన మహోత్సవం (హరితహారం) ద్వారా చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సత్యనారాయణ రాఘవులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్స్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్ మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులుఅందరికీ (జీ ఓ 11)ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపిన యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే మా డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ నెల 7 న టీజీఎన్పీడీసీఎల్ కంపెనీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అప్పటికి యాజమాన్యం స్పందించకుంటే ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఆందోళనలో ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మెన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం, భాస్కర్, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, వెంకటేష్, హాజర్,తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ హైదరాబాద్ శిక్షణ ,ఉపాధి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టిఎఎంసిఎమ్) సంయుక్త ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు క ల్పించుటకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పె యింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్, ఒమన్ లో డైరెక్ట ర్ స్టడీస్ అండ్ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్స్ & టెక్నికల్ ఆఫీసర్, క్లోత్స్ క్లీనర్, అగ్రికల్చర్ ఇంజనీర్, కొబ్బరి కోత కార్మికులు, కాంక్రీట్ 3D ప్రింటర్ ఆపరేటర్,జర్మనీలో రిజిస్టర్డ్ జనరల్ నర్స్, ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, ఖతార్ లో(దోహా): రిజిస్టర్డ్ నర్స్ (పురుషులు ,మహిళలు), హౌస్ కీపింగ్, వెయిటర్స్, కుక్స్, హోటల్ రిసెప్షనిస్ట్ (మహిళలు మాత్రమే), గ్రీస్ లో స్పా థెరపిస్ట్ (మహిళలు మాత్రమే), ఎలక్ట్రీషియన్లు, మెయింటెనెన్స్, ప్లంబర్లు, లైఫ్ గార్డ్స్, గార్డెనర్స్, క్లీనర్స్, బెల్ బాయ్స్ ఫిషర్‌మెన్. ఉద్యోగాలు కల్పిస్తున్నామని, అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యార్హత, ధృవీకరణ పత్రాలతో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని మొదటి అంతస్తు, గది నెంబర్ 232 నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పని వేళల్లో 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చుఅని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జై భీమ్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కరీంనగర్:ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులు జన్మించిన పవిత్ర మాసమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ లు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కరీంనగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్న భీమ్ యాత్ర పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏప్రిల్ మాసంలో మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిభాపులే, బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహానుభావులు జన్మించిన పవిత్ర మాసమని కులమతాలకతీతంగా గొప్పగా ప్రజలందరూ వారి జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, వారి ఆశయాలకనుగుణంగా నేటి యువత ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో గత ఐదు ఏళ్లుగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నగరంలోని కిసాన్ నగర్ నుండి కోర్ట్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టే యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములై యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు,నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ గడ్డ ప్రదీప్,కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు మిడిదొడ్డి నవీన్, అంబేద్కర్ యూత్ సభ్యులు కొమ్ముల కరుణాకర్, లింగంపెల్లి రాజేష్, పులిపాక సాయికుమార్, కళ్ళపెల్లి నవీన్, గసికంటి దీపక్, బోనా సాగర్, మల్యాల కిరణ్, వేదిర వామన్, దాసరపు వంశీ ప్రణయ్, మడక అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న దేవస్థానంలో ప్రత్యేక పూజలు



ప్రజా పక్షం/వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధిలో భాగంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామివారికి మంత్రోచ్ఛారణల మధ్య సుప్రభాత ధారాభిషేకం, మహాపూజలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు, ఆలయంలో ఉన్న హనుమాన్ మూలమూర్తులకు మేళతాళాల మధ్య వేద స్వస్తి మంత్రాలతో చందనాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న-భీమన్న ఆలయాలతో పాటు అనుబంధ ఆలయాలను మామిడాకులు, కొబ్బరాకులతో చేసిన తోరణాలు మరియు రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# మండల వ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభల నిర్వహణ

ప్రజాపక్షం /మల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అధికారులు సర్పంచులు పాలకవర్గ సభ్యుల సహకారంతో గ్రామ సభలను నిర్వహించారు. ప్రగతి ప్రణాళికలో జరిగిన అభివృద్ధి పనులను వివరించి , గ్రామాల్లో ప్రస్తుతం నెలకొన్న సమస్యలను ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రవేశపెట్టిన అంశాలను గ్రామ సభ వేదికలుగా పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాలలో అన్ని గ్రామాల సర్పంచులు మండల స్థాయి అధికారులు ఉపసర్పంచ్లు ,పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామగిరిలో ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న వర్ధంతి

ప్రజాపక్షం/రామగిరి :రామగిరి మండలంలోని సెంటినరీనరికాలని లో అంగడి బజార్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న సేవలను స్మరించుకున్నారు.వ్యక్తులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో భారీగా ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు.స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా జరిగింది.

# గ్రామ గ్రామాన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు



ప్రజాపక్షం/ముత్తారం : రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడానికి చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల యాక్షన్ ప్లాన్" కార్యక్రమం భాగంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు దశలో ఉన్న అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమీక్షించారు.వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మీ సేవకు అంతరాయం

నేటి నుండి 5 వతేదీ వరకూ సేవల నిలుపుదల

తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి

ప్రజాపక్షం/ముత్తారం : సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో మీ సేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 3 సాయంత్రం 5గంటల నుంచి 5వ. తేదీ ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు కొనసాగనున్నట్లు తెలిపారు.సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్ గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నారని,ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు,వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవని వారు సూచించారు.నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు.సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించడంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంత మైన, అంతరాయంలేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయో గపడుతుందని తాసిల్దార్ తెలిపారు. కాగా ఈ అంతరాయానికి మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సామాజిక విప్లవ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ లత హాజరై పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి అభివృద్ధి అధికారి సునీత, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, బిసి సంఘం నాయకుడు ముసిపట్ల లక్ష్మి నారాయణ ఉన్నారు.

## భీష్మ క్రికెట్ కప్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో రానున్న వేసవిలో జిల్లా గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్తర తెలంగగాణ స్థాయి భీష్మ క్రికెట్ కప్ అవాగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్తర తెలంగాణలోని యువకులు ఈ క్రికెట్ టోర్నిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయిన్‌పెల్లి ప్రశాంత్ రావు, జుంబర్తి గంగ లక్ష్మి, నాయకులు పవన్, రాకేష్, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని మొదటి వార్డులో గురువారం పట్టణ ప్రగతిలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలో కాంగ్రేస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ షాకీర్ ప్రత్యేక అధికారి ప్రదీప్ కుమార్ ఎడి విద్యుత్‌కు ,కౌన్సిలర్ తోపారపు ప్రశాంతికి వేరు వేరుగా పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా వేసవి కాలం సమీపించడంతో త్రాగు నీటి కొరత లేకుండ చూడాలని మరియు విద్యత్ స్తంబాలు వెయ్యాలని,సిసి రోడ్లు మురికి కాలువ నిర్మాణాలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి హరీష్ అంగన్వాడీ సింధూరి,ఆర్‌పి రవళి,ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కంబంపాటి కిరణ్ ఆధ్వర్యంలో, మెట్‌పల్లిలోని శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆహ్వాన పత్రికను విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 12 సాయంత్రం 5 గంటలకు మెట్‌పల్లి స్టేడియంలో జరగనున్న హిందూ సమ్మేళనంలో ప్రతి హిందువు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు. మాసుల ప్రవీణ్. గుడిగందుల అజయ్, బొడ్ల ఆనంద్, బత్తుల నరేష్, నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకే వార్డు సభలు

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ వాణి



**ప్రజాపక్షం/జగిత్యాల :**సమస్యలను పరిష్కరించేందుకే వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా పలు వార్డుల్లో కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో వార్డు సభలను నిర్వహించారు. చైర్ పర్సన్ వాణి హాజరై మాట్లాడుతూ వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో సమస్యలను నేరుగా తెలుసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అధికారులు ఉన్నారు. అలాగే 25 వార్డులో వార్డు సభను కౌన్సిలర్ సామల్ల జమున రాజశేఖర్ బహిష్కరించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు సభను ముందుగా నిర్ణయించిన ప్రదేశంలో నిర్వహించని కారణంతోనే వార్డు సభను బహిష్కరించినట్లు కౌన్సిలర్ విలేకరులకు వివరించారు.

# కాళ్మొక్తా.. స్తంభాలు తొలగించండి సారూ..



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** తనకున్న కొద్దిపాటి భూమిలో ఒకే చోట ఆరు కరెంటు స్తంభాలు విద్యుత్ శాఖ అధికారులు వేయడంతో తనకు ఇబ్బందిగా మారిందని గ్రామానికి చెందిన మహిళా రైతు కాళ్లు మొక్కుతా బాంచన్ అంటూ విద్యుత్ శాఖ ఎఇ కాళ్లపై పడి వేడుకొంది. మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తన ఇంట్లో మగవారు లేకపోవడంతో అధికారుల చుట్టూ తానే ప్రత్యక్షంగా విద్యుత్ పోల్స్ ని తీసివేయాలని మూడు సంవత్సరాలుగా శతవిధాల వేడుకున్నప్పటికీ తన విన్నపాన్ని అధికారులు పట్టించుకోవడంలేదని తన మనుమడు మనమరాలుతో సహా విద్యుత్ అధికారి కాళ్లపై పడి వేడుకోవడం స్థానికులను ఆలోచింపజేసింది. తనకు గ్రామసభ ద్వారా అయినా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది ఆ మహిళా రైతు. ఏది ఏమైనప్పటికీ గురువారం జరిగిన గ్రామసభలో విద్యుత్ శాఖ అధికారుల విధి నిర్వహణ పై గ్రామసభలు అనేక ఫిర్యాదులు రావడం తో వారి వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. కాగా అన్ని శాఖల గ్రామ స్థాయి అధికారులు సమయానికి హాజరవాల్సి ఉండగా కొన్ని శాఖల అధికారులు అసలు హాజరకపోవడం మరికొన్ని శాఖల అధికారులు సమయపాలన లేకుండా సభ జరిగే సమయంలో హాజరవ్వడంపై సభకు హాజరైన సభ్యులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# అర్జీ వన్ జనరల్ మేనేజర్ అభినందన

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో బొగ్గు రవాణా లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ డిపార్ట్మెంట్ అధికారుల ను ఉద్యోగులను ,కార్మికుల ను అభినందించారు.గురువారం వన్ సి.హెచ్.పి లో జరిగిన అభినందన కార్యక్రమంలో అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సి.హెచ్.పి లో గత దశాబ్ద కాలంగా జరగని బొగ్గు రవాణా రికార్డ్ ను 2025–2026లో అధిగమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2015–2016 లో 1322 రేకుల ద్వారా 51 లక్షల రవాణా చేస్తే 2025–2026లో 1376 రేకుల ద్వారా 55 లక్షల బొగ్గు రవాణా చేసి అల్ టైం రికార్డు సృష్టించారని ఆయన తెలిపారు. అంతే కాకుండా నెలవారిగా కూడా మార్చి నెలలో 147 రేకుల ద్వారా 5 లక్షల 85 వేల టన్నుల రవాణా చేసి ఇంతకు ముందు ఉన్న రికార్డు (135 రేకులు,డిఇసి25) ను అధిగమించడం జరిగిందని, ఇది అధికారుల, ఉద్యోగుల, కార్మికుల సమిష్టి కృషి అని ఆయన వారిని అభినందించారు. అదేవిధంగా అత్యదిక స్థాయిలో బొగ్గు రవాణా కు సహకరించిన రామగుండం రైల్వే ఏరియా ఆఫీసర్ అక్షయ్ కుమార్ పాటిల్ , స్టేషన్ సూపరింటెండెంట్ మునిరాం మీనా లకు జి.ఎం ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇదే స్ఫూర్తిని భవిష్యత్లో కొనసాగించి అత్యున్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ అభినందన కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారులు శ్రీనివాస్, జశ్వంత్, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ లోని యాదవ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, జనగామ డివిజన్ ను టూ టౌన్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపాలని తదితర డివిజన్ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆరవ డివిజన్ సమితి ఆధ్వర్యంలో గురువారం జనగామ లో జరిగిన వార్డు సభ లో వార్డు సభ ఆఫీసర్ కు మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామనిరమేశ్ కు సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్ లో యాదవ నగర్ బస్తీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, డివిజన్ ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలీనం చేయాలని, ఓపెన్ డ్రైనేజీ లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు గా మార్చాలని, ప్రధాన రోడ్డు కు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం కల్పించాలి, శివాలయాన్ని ఆధునీకరించాలని, ఎల్లమ్మ గుడి రోడ్డు ను కొత్తగా సిసి రోడ్డు వేయాలని, ఎల్లారం పోచమ్మ గుడి దగ్గర లో ఉన్న శివాలయం నుంచి గోదావరి నది వరకు సిసి రోడ్డు వేయాలని, జనగామ చెరువు లోకి గోదావరిఖని నుంచి వచ్చే మురికి నీరు ను శుద్ధి చేసి పంపాలని, జనగామ చెరువును మిని ట్యాంక్ బండ్ గా మార్చి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమం లో ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు దోరగండ్ల మల్లయ్య, డివిజన్ ప్రజలు పృథ్వీ రాజ్, గుండబోయిన సారయ్య, ఊదరి పోషం ,తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసి పంటలు కాపాడండి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్టుపల్లి మండలం కోనరావుపేట గ్రామ రైతులు సాగునీటి సమస్యతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎఫ్ఎఫ్ సికెనాల్ ద్వారా పెద్ద వాగులోకి నీటిని విడుదల చేసి,అక్కడి నుంచి మాన్పూర్ కెనాల్ ద్వారా తమ గ్రామానికి సాగునీరు అందించాలని వారు కోరుతున్నారు.ఈ మేరకు రైతులు ఇఎన్‌సి హైదరాబాద్‌కి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు.అలాగే మెట్టుపల్లి ఎస్ఆర్ఎస్‌పిఇఇ సురేష్‌ను కూడా కలిసి తమ బాధను తెలియజేసినా,ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపించారు. నీరు అందక చేతికి వచ్చే పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన ఒక రైతుకు ఎలాంటి అనుమతులు లేకుండానే నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాల రైతులకు సమానంగా సాగునీరు అందించాలని, కోనరావుపేట. కొండ్రికర్ల గ్రామాలకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మారు గంగారెడ్డి, అనిరెడ్డి ఆనంద రెడ్డి,మారు సాయి రెడ్డి, నల్ల రాజేష్,పెంట ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన వైస్ చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/రాయికల్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గురువారం రోజు 4వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్యశ్రీధర్ రెడ్డి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఇట్టి సభలో వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.ఈ వార్డు సభ లో కమీషనర్ కె.నాగరాజు, తహసీల్దార్ నాగార్జున, ఎంఇఒ రాఘవులు , సబ్ ఇన్స్‌పెక్టర్ సుధీర్ రావు, శ్రీయుత ఎడిఇ ఎలెక్ట్రిసిటీ, హౌసింగ్ ఎఇ తిరుమల ,వార్డు అధికారి బి.రాకేష్ రావు, ఆర్.పి రిజ్వాన,ఏ ఎన్ ఎం విజయ లక్ష్మి ,అంగన్వాడీ టీచర్స్ సుమలత,రజిత,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ ఆలయానికి దారి హద్దులు ఏర్పాటు

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో గన్నే గుట్ట పైన ఉన్న కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయం దారి కొరకు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దారి చూపించి హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ వినతి పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డిజిటల్ మెటీరియల్ తో కొలతలు చేసి సక్రమంగా హద్దులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ దేవాదాసు,గ్రామ పరిపాలన అధికారి శ్రీనివాస్,అసిస్టెంట్ గ్రామ పరిపాలన అధికారి నిమ్మల తిరుపతి,వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగా మల్లయ్య,తొగిటి నవీన్,భూపల్లి పరమేష్,ఆలయకమిటి చైర్మన్ రాజనాల మధు,మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి,గ్రామస్తులు కొల్ల కృష్ణా రెడ్డి, అనుమల్ల సత్యనారాయణ,పాలడుగు లింగారెడ్డి,శివనీతి కిష్టయ్య,అరవింద్,శ్రీనివాస్ భూమి పట్టా దారులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో వార్డు సభ

**ప్రజాపక్షం/రాయికల్ :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో వార్డు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ వేముల మౌనిక రాము అధ్యక్షత వహించారు. పట్టణంలోని పివిఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వార్డు ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఫయాజ్, విద్యుత్ శాఖ అధికారి శ్రీధర్,అంగన్వాడి కార్యకర్త పద్మ, మెప్మా ఆర్పీ రూపశ్రీ,ఆశ వర్కర్ భారతి,అలాగే వార్డు ప్రజలు దరి రాము,శేఖర్, లక్ష్మణ్, రఫీ,రాజీ భాయి,అబిద్,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** తాగునీటి కోసం తల్లాడుతున్న గిరిజన పల్లెలోని కష్టాలను పారుపల్లి సర్పంచ్ నెరవేర్చడంతో గిరిజన పల్లెలోని గిరిజన కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది.గతంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన సర్పంచ్ అభ్యర్థి సంపత్ దృష్టికి తీసుకువెళ్లారు. అయితే తను గెలిచినట్లయితే గ్రామంలో కొత్తగా బోరు వేయించి మోటర్ తో తాగునీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామంలోని గిరిజనుల తాగునీటి సమస్యను తీర్చారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాపక్షం/ముస్తాబాద్:మండలంలోని చీకోడు గ్రామం సర్పంచ్ బొమ్మెనా ఆంజనేయులు ఆధ్వర్యంలో సిద్దిపేటలో పిఎస్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చీకోడ్ గ్రామానికి చెందిన కార్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని చీ కోడ్ గ్రామ గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు అందించాలని కోరగా. వెంటనే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు మహిళా కార్మికులకు చీరలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో స్వచ్ఛత శుభ్రం వెనుక పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు, ఉప సర్పంచ్ రంజిత్, బాద నరేష్, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న

ప్రజాపక్షం/ముత్తారం : మంథని నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిధి, స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మంథని మండల ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏగోళం శంకర్ గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంథనిలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి గణంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్ ,3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మయ్య, నాయకులు వేల్పుల గట్టయ్య, అంబటి నర్సింగ్,పిల్లి సత్తయ్య, పర్వ బక్కన్న,కొత్త బాలయ్య,పూధరి సాగర్,ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, జావిద్, గౌడ సంఘం సభ్యులు పూదరి సమ్మయ్య, మాచీడి సత్యనారాయణ,తాటి సమ్మయ్య బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 40వ డివిజన్ ప్రజలను కుక్కలు, కోతుల బారి నుండి కాపాడండి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు



ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ నగరంలోని 40వ డివిజన్ హనుమాన్ నగర్, తిరుమల నగర్ ప్రజలను కుక్కలు కోతుల బెడద నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం 40వ డివిజన్లో బ్లూ బెల్ స్కూల్ వద్ద జరిగిన ప్రజా పాలన వార్డు సభలో కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని కోరుతూ వార్డు ఆఫీసర్ స్రవంతి, సిఓ పద్మ, జవాన్ సంజీవ్ లకు సిపిఐ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ 40వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, తిరుమల నగర్ ప్రజలు వీధి కుక్కల ఆగడాలు భరించలేకపోతున్నారని, కోతుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్నపిల్లలను స్కూలుకు పంపించే సమయంలో కోతులు బ్యాగులు గుంజుతూ మనుషులపైకే వస్తున్నాయని, కుక్కలు స్కూల్ పిల్లలకు టిఫిన్ ఇచ్చే సమయంలో వెంటపడుతున్నాయని చిన్న పిల్లల పైకి వస్తున్నాయని దీంతో పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మునిసిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. వీధి కుక్కలు, కోతులు దాడి చేయడం వల్ల గతంలో హనుమాన్ నగర్ లో ఒక వ్యక్తి మరణించాడు అని అయినా అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే అధికారులు కుక్కలు, కోతుల నుండి ప్రజలను కాపాడాలని లేనిపక్షంలో ప్రజల చేత ఆందోళనలు చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బొద్ద ప్రభాకర్, భగవాన్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ నూతన సాంకేతికతపై పట్టు సాధించాలి

### మాజీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ కళాశాల డా.పి.వి.రావు

### ఘనంగా వ్యవసాయ కళాశాల వార్షికోత్సవం

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల పొలాస 14 వ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్, పి.జె.టి.ఎస్.ఏ.యు. డా. పి.వి.రావు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు తాము తయారుచేసిన వివిధ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేసి వచ్చిన అతిథులకు వాటి గురించి వివరించారు. కళాశాల ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి అతిథులు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ కళాశాల డీన్ డా.భోగా నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం వ్యవసాయ కళాశాల జగిత్యాల సాధించిన విజయాలను చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాలలో జాతీయస్థాయిలో జగిత్యాల విద్యార్థులు సాధించిన విజయాలను గురించి కళాశాల డీన్ డా.భోగా నీరజ ప్రభాకర్ తెలియజేశారు. ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధనా విభాగం ఏ.డి.ఆర్ డా.హరీష్ కుమార్ శర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి ఉన్నత విజయాలు సాధించే దిశగా కృషి చేయాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్. పి.వి రావు గతంలో తనకు వ్యవసాయ కళాశాల జగిత్యాలతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ, అప్పుడు తన ఆధ్వర్యంలో చదువుకున్న వ్యవసాయ కళాశాల జగిత్యాల విద్యార్థులు ఇప్పుడు ఉన్నత భవిష్యత్తును పొంది సమాజంలో మంచి స్థాయిలో ఉన్నారని వారు గుర్తు చేసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో వస్తున్న మార్పులు నూతన సాంకేతిక విధానాలపై విద్యార్థులు అవగాహనను పట్టును పెంచుకోవడం ద్వారా ఈ పోటీ ప్రపంచంలో మరింత ముందుకు వెళ్లవచ్చని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక క్రీడల పోటీలలో ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రధానం అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆఫీసర్ ఇంచార్జ్ స్టూడెంట్ అఫైర్స్ డా.రత్నాకర్, ఆఫీసర్ ఇన్చార్జ్ అకాడమిక్ మ్యాటర్స్ డా.ఎల్లా గౌడ్, పురుషుల బాలికల హాస్టల్ వార్డెన్ డా. తిరుపతి, డా.సౌజన్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.మహేశ్వర్, కళాశాల సీనియర్ సిబ్బంది, బోధన బోధనేతర సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే, వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

## గ్రామస్తుల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తుమ్మెనాల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులలో తరగతి గది సామర్థ్యాల పెంపుకై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడంతో పాఠశాల గణనీయంగా అభివృద్ధి జరిగిందన్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 21 నుండి 47 కు పెంచేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకై గ్రామస్తులు చొరవచూపి పాఠశాలకు రంగులు వేయించడం,బెంచీలు,కుర్చీలు ఇతరత్రా సామగ్రి అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు శిరీష, జెడ్పిహెచ్ఎస్ హెచ్ ఎం వేణుమాధవ్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో చైన్ స్నాచింగ్

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణవీధిలో గురువారం సాయంత్రం నడుచుకుంటూ వెళ్తోన్న వృద్ధురాలి మెడలోనుండి రెండు తులాల బంగారు కుత్తికట్టు ఆగంతకుడు తెంపుకుని పరారీ అయిన ఘటన కలకలం రేపింది. బాధితురాలు పట్టణానికి చెందిన మాదాసు గుండవ్వ (70) రోజులాగే బ్రాహ్మణవీధిలోని ఓ ఇంటిలో పనుల కోసం వెళ్తున్న సమయంలో వెనకనుండి నడుచుకుంటూ వచ్చిన ఆగంతకుడు ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దాడిచేసి మెడలోని రెండు తులాల బంగారు కుత్తికట్టు తెంపుకుని క్షణాలలో మాయమయ్యాడు.వృద్ధురాలి కేకలతో ఇళ్లనుండి బయటకు వచ్చిన స్థానికులు ఆగంతకుడి కోసం వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు.ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సంఘటన వివరాలను సేకరించి వీధుల్లోని సిసి కెమెరాలను పరిశీలించారు.

# సిరిసిల్ల సెస్‌ను టిజిఎన్ పిడిసిఎల్‌లో కలపాలనే యత్నాలు మానుకోవాలి

### సిరిసిల్లలో సెస్ ఉందా లేదా?

### సిరిసిల్ల సెస్ నష్టాల్లో ఉందనేది పచ్చి అబద్ధం

### కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ రావు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల సెస్ ను టిజిఎన్ పిడిసిఎల్ లో కలుపాలనే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెస్ లైసెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేయకపోవడాన్ని ఖండిస్తూ సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ రావు, కొండూరి రవీందర్‌రావు, తోట ఆగయ్యలు మాట్లాడారు. సిరిసిల్లలో సెస్ ఉందా లేదా అని ప్రజలు ఆయోమయంలో పడ్డారని దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో సెస్ లేదని ఎంపీడీసీఎల్ లో కలిపామని ఎందుకు చెప్పలేక పోతున్నారని, ధైర్యం లేక చెప్పలేక పోతున్నారా అని ప్రశ్నించారు. లైసెన్స్ గడువు ముగిసింది కాబట్టి ఎన్పీడీసీఎల్ లో కలిపామని చెప్పుతున్న సీఎం డి లైసెన్స్ రెన్యువల్ అయ్యాక సహకార సంఘానికి ఇస్తారా లేదా అని స్పష్టత ఇవ్వాలన్నారు. సిరిసిల్ల సెస్ నష్టాల్లో ఉందనేది పచ్చి అబద్ధమని సెస్ కు రాష్ట్ర ప్రభుత్వమే 700 కోట్లు బాకీ పడ్డదని మండిపడ్డారు. సెస్ కు ప్రభుత్వమే బాకీపడి అవినీతి జరుగుతుందని నష్టాల్లో ఉందని అబండాలు వేయవద్దని హెచ్చరించారు. సెస్ పరిధిలో వినియోగదారులకు ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయిన, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మెరుగైన సేవలను సహకార సంఘం అందిస్తుందని, పక్క జిల్లా వారు సిరిసిల్ల సెస్ అందించే సేవలను ను చూసి ఈర్ష పడుతున్నారని అన్నారు. సిరిసిల్లలో గత 56 సంవత్సరాల నుండి సెస్ బ్రహ్మాండంగా నడుస్తుందని అన్నారు. ఇలాంటి కుటిల రాజకీయ ఎత్తుగడలు ఇంతకుముందు ఎన్నోసార్లు జరిగాయని చంద్రబాబు నాయుడు హయాంలో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, కెసిఆర్ హయాంలో చాలామంది సెస్ ను విలీనం చేయాలని కుట్రలు చేసినప్పటికీ సెస్ చాలా బాగుందని ఫైల్ పక్కకు పెట్టారని, ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి దగ్గరకు అలాంటి కుట్ర దారులే ఫైలు ను తీసుకెళ్లారని ఈ ఆలోచన రేవంత్ రెడ్డి పక్కకు పెట్టి లాభాల బాటలో నడుస్తున్న సహకార సంఘం లైసెన్స్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెస్ ను ప్రపంచ దేశాలు కేసు స్టడీ చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విదేశాలకు వెళ్లి వచ్చారని, సోలార్ ఎనర్జీ ద్వారా ప్రభుత్వ భూములలో ఏర్పాటు చేస్తే రామగుండం నుండి విద్యుత్ను తీసుకోవాల్సిన అవసరం లేదని సోలార్ విద్యుత్ తోనే ఉన్న బాకీలను కూడా ప్రభుత్వం తీర్చుకోవచ్చని, గ్రీన్ ఎనర్జీ ద్వారా ప్రభుత్వ భూముల్లో సోలార్ ప్యానల్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దీనిపై ప్రత్యేక చొరవ చూపాలని, 56 సంవత్సరాల చరిత్ర గల సెస్ శ్రమను బురదలో పోయొద్దని అన్నారు. పాత రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే ఆఫీసుల చుట్టూ తిరిగి వేసారి పోయిన రోజులు ఉన్నాయన్నారు. సెస్ లో అలాంటి సమస్యలు లేవన్నారు. సెస్ లో అన్ని రకాల రాజకీయ పార్టీల డైరెక్టర్లు ఉన్నారని, మీరందరూ ఒక జేఏసీ లాగా ఏర్పడి సెస్ ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సెస్ యొక్క లైసెన్స్ పొడిగించాలని సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి బిఆర్ఎస్ తరపున కోరుతామని అన్నారు. సెస్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి ప్రజల సంక్షేమం కోసం ఆలోచించాలని, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయని ప్రజల సంక్షేమమే ముఖ్యమని అన్నారు. ముఖ్యమంత్రి సెస్ ను ఎంపీడీసీఎల్ లో విలీనం చేసే జీవో ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కార్యదర్శి మ్యాన రవి, రామ్మోహన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలో గురువారం విఠలేశ్వర ఆలయంలో ఆలయాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయల కమి టీ అధ్యక్షుడిగా దొంతుల్వార్ పోశెట్టి,ఉపాధ్యక్షుడిగా బొడకే అనిల్,క్యాషియర్ గా గార్గోట్ పోశెట్టి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ..కార్యవర్గ సభుల,గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఆయన అభివృద్ధికి కృషి చేస్తానని అయన అఅన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు సచిన్. హెచ్. విట్టల్,సంతోష్,నారాయణ,వెంకటేష్లక్ష్మ ణ్, ఆనంద్పటేల్,శ్యామ్,చంద్రకాంత్,మరోతి ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ముధోల్ :** మండలకేంద్రతో పాటు మండలంలోని ఆయా గ్రామాలో ఉన్న హనుమాన్ ఆలయాల వద్ద గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని అష్ట గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించిని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ప్రత్యేక పూజలు దూప దీప నైవేదాయలతో ఆలయ పండితులు జంగం విశాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పాడిపంటలు బాగుండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం గ్రామస్థులకు అన్నదాన అనంతరం పెద్ద ఎత్తున భక్తుల కొరకుఅన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణమంతటా భక్తి వాతావరణం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు పట్టణంలోని పలు అంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు.భాగ్యనగర్లో వేడుకలు ముఖ్యంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని 33వ వార్డు భాగ్యనగర్లో గల శ్రీ భక్త అంజనేయ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.కాలనీ వాసుల, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అనంతరం పట్టణంలోని మరికొన్ని ఆలయాలను సందర్శించిన ఆయన భక్తులతో కలిసిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమంతుడి అశీస్సులతో రాష్ట ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.అంజేయ స్వామి భక్తి,ధైర్యం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరసనకు

### సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ నిర్మల్ కమిటీ ఆధ్వర్యంలో గత 10 రోజుల నుండి చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారువిద్యుత్ ఉద్యోగుల నాణ్యమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.విద్యుత్ ఉద్యోగులకు పూర్తి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని తెలిపారు.విద్యత్ ఉద్యోగ సంఘాల నాయకులు,బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసన్ కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పులు అమలు చేయాలి

### టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఆర్టిసన్ కార్మికులకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ కార్మికుల వంట వార్పు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో సూపర్డెంట్ కార్యాలయం ముందు వంటా వార్పు జరుగుతున్న సమ్మెకు (టి.యు.సి.ఐ) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందిరు.ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న మాట్లాడుతూ తెలంగాణ ఒకనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్ట్ సిస్టన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చాడు.కానీ తన పరిపాలనలో అట్టి హామీ ని అమలు చేయకపోవడం వలన విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు సుమారు 23,000 మంది సమ్మెబాట పట్టారు.కెసిఆర్ దారిలోనే రేవంత్ రెడ్డి సర్కారు నడుస్తున్నాడని ఎద్దేవా చేశారు.కీలక రంగమైన విద్యుత్ సమ్మెలోకి దిగితే అతలాకుతలం గా మారి స్థితి దాపరించి ఉందని,ఈ స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చి కార్మిక సంఘాలు,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్లు,లేబర్ అధికారులు,సమక్షంలో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించవలసిందిగా డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ వర్కర్లను ఆర్టిజన్లుగా మారుస్తూ స్టాండింగ్ ఆర్డర్స్ రూపొందించాలని,పర్మినెంట్ విద్యుత్తు ఉద్యోగులకు వర్తించే సర్వీస్ రూల్స్ ఆర్టిజన్లకు అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.యు.సిఐ జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మ ణ్,తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్,శ్రీనివాస్రాజ్,విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ఘనంగా ఈఎంటీ డే

### ఏడాదిలో 30 వేల మందికి ప్రాణదానం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఆపదలో ఉన్న వారికి అభయమిస్తూ,ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆసుపత్రికి చేర్చి పునర్జన్మ ప్రసాదిసున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల(ఈఎంటి) సేవలు మరువలేనివని నిర్మల్ జిల్లా 108 సిబ్బంది పేర్కొన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో ఈఎంటీ కే వేడుకలను 108 అంబులెనవ్స సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఎంటీలు ,పైలట్లు కేక్ కట్ చేసి ఒకిరకొకరు,శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఒకే ఏడాదిలో 30,128 మందికి సేవలు గడిచిన ఏడాది కాలంలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 108 సేవలు అద్భుతమైన ఫలితాలను సాధించాయి.మొత్తం 20,128 అత్యవసర కేసులకు సిబ్బంది సకాలంలో స్పందించి వైద్య సహాయం అందించారు.ఇందులో ప్రమాద బాధితులు,గర్భిణీలు,గుండెపోటు,స్ట్రోక్ బారిన పడిన వారు వేలాది మంది ఉన్నారు.పట్టణం ప్రాంతాల్లో కూడా 24 గంటల పాటు ఉచిత అత్యవసర సేవలు అందిస్తూ 108 వాహనాలు ప్రజల నమ్మకాన్ని చూరగోన్నాయి.

### గోల్డెన్ అవర్లో ప్రాణ రక్షణే లక్ష్యం..

ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ లింగాచారి మాట్లాడుతూ,అత్యవసన సమయంలో మొదటి స్పందనకర్తలుగా ఈఎంటీలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.సంఘటన స్థలంలోనే ప్రాథమిక చికిత్స అందించి,రోగి పరిస్థితిని స్థిరపరిచి సురక్షితంగా ఆసుపత్రికి తరలించడం ద్వారా మరణాల రేటును తగ్గించగలుగుతున్నామని తెలిపారు.సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని,ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 108 కి కాల్ చేయాలని సూచించారు.

### ప్రతి ప్రాణం మాకు అమ్యూలమే

### సాగర్ ఈఎంటీ

సేవే మా లక్ష్యమని ఈఎంటీ సాగర్ పేర్కొన్నారు.కొన్ని నిమిషాల వ్యవధిలోనే సంఘటనా స్థలానికి చేరుకుని,గోల్డెన్ అవర్ లో అందించే చికిత్స ఎంతో మంది ప్రాణాలను కాపాడుతోందని,ప్రతి ప్రాణాన్ని కాపాడటం తమకు సంతృప్తినిస్తుందని అయన తెలిపారు.మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ఈఎంటీలు,పైలట్ల సేవలను జిల్లా ప్రజలు,అధికారులు అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు..

**ప్రజాపక్షం/కుంటాల :** అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం కుంటాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ సభలు నిర్వహించా.అయన మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్దిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందని,దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్దిపొందుతున్నారని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా ప్రజలంతా భాగస్వామ్యం కావాలిని,అధికారులంతా జవాబుదారితనంతో పని చేస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.స్థానిక సర్పంచ్ జక్కుల గజేంధర్,తహసీల్దార్ కమల్ సింగ్,ఎంపీడీవో అల్లాడి వనజ,ఎంపీఓ అబ్దుల్ రహీం,వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

## అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని 32 గ్రామపంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ లో ఇంచార్జ్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు.మొదటిగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపీడీవో శేఖర్,సభకు వినిపించి సమావేశాలను ప్రారంభించారు.నేరడిగొండలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలోని ప్రజా పాలనలోని పథకాల రూపకల్పన ఇప్పటివరకు ఎంతవరకు పురోగతి వచ్చిందని పురోగతి విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని లేనట్టయితే అధికారుల లోపంతో నాయకులు బద్నాం అయ్యే పరిస్థితులు ఉంటామని ప్రతి ఒక్క లబ్ధిదారునికి పథకాలు అందే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా 'జాతీయ ఈఎంటీ' దినోత్సవం

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** అత్యవసర వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎమర్జెన్సీ మెడిక్ టెక్నీషియన్ల సేవలను గుర్తిస్తూ గురువారం ఆదిలాబాద్ జిల్లాలో 'జాతీయ ఈఎంటీ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎంటీలు 108 వ్యవస్థకు వెన్నెముక వంటి వారని ప్రశంసించారు. ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవాలు వంటి అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి చేరేలోపే ప్రాథమిక చికిత్స అందిస్తూ వేలాది ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. అనంతరం ప్రోగ్రామ్ మేనేజర్ జయ్యా సామ్రాట్ మాట్లాడుతూ... పగలు, రాత్రి అనే తేడా లేకుండా, వాతావరణ పరిస్థితులతో సంబ ంధం లేకుండా ఈఎంటీలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని తెలిపారు. వారి అంకితభావం వల్లే 108 సేవలు ప్రజల్లో ఎంతో నమ్మకాన్ని సంపాదించుకున్నాయని వెల్లడించారు. జిల్లాలోని ఈ ఎంటీలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తూ అనేక క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణరక్షణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లాలోని ఈఎంటీ సిబ్బంది, పైలట్లు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రాజ్యాంగ ఆదేశిక సూత్రాల అవగాహన

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో 'రాజ్యాంగ ఆదేశిక సూత్రాల ప్రాధాన్యత' పై గురువారం విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన అధ్యాపకులు పుట్ట లక్ష్మ ణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగంలోని 36 నుండి 51 వరకు గల నిబంధనలు ఆదేశిక సూత్రాల గురించి వివరిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వాలు ఈ సూత్రాలనే తమ పరిపాలనా ఏజెండాగా మార్చుకోవాలని సూచించారు. సామ్యవాద, గాంధేయవాద భావనలతోనే దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అధికార వికేంద్రీకరణ, సమాన వేతనం, మద్యపాన నిషేధం వంటి అంశాలను ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మహమూద్ ముబారక్, అధ్యాపకులు శ్రీనివాస్, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆదిలాబాద్ ఆర్ఎంగా విజయభాను బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ మావల:** ఆర్టీసీ ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్గా విజయభాను గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. గతంలో ఆర్ఎంగా పనిచేసిన భవాని ప్రసాద్ బదిలీ కావడంతో ఆయనకు సిబ్బంది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం శ్రీహర్ష, డిప్యూటీ ఆర్ఎం రామయ్య, డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, ఆర్ఎం కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఘనంగా నివాళులు

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్:** తెలంగాణ తొలి బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్ధార్ పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, బీసీ గౌడ్ సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/మావల:** పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సిరికొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ యేగడే మదన్కు హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందడంతో 1993 బ్యాచ్కు చెందిన హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి రావడంతో గురువారం పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన తర్వాత జగిత్యాల జిల్లాకు బదిలీ అవ్వడం జరిగిందన్నారు. పదోన్నతి పొందిన తర్వాత మరింత ఉత్సాహంగా, అంకితభావంతో పోలీసు విధుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. పోలీసు విధులలో నీతి నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో అన్నిగ్రామ పంచాయతీలలో గురువారం గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. పలు సమస్యలు గ్రామస్తులకు తీసుకువచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, వీధి దీపాలు బిగించాలని రోడ్లు వేయించాలని గ్రామస్తులు కోరారు. ఇంటి బకాయిలు సకాలంలో చెల్లించాలని గ్రామ కార్యదర్శులు సూచించారు. మొదటి గ్రామ సభకు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలు, అన్నదాన సత్రాలు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్రలు భక్తులు నిర్వహించారు. భక్తులు పూజ భజన కార్యక్రమాలు జరిపి డిజెచప్పుళ్ళతో గ్రామంలో అన్ని వీధులు శోభాయాత్ర ర్యాలీ జరిపారు. అనంతరం అన్నదాన సత్రం నిర్వహించారు.

## వసతి గృహ పనులు త్వరగా జరగాలి

ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలం అయిలాపూర్ లో ఎస్‌సి బాలుర వసతి గృహం పనులు నాణ్యతగా పూర్తి చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వసతిగృహ నిర్మాణం పనులు పరిశీలించి అధికారులను ఆదేశించారు. నందిపేట్ మండల బిజెపి యువ నాయకులు పిస్క కుశల్‌ను శాలువా కప్పిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఎమ్మెల్యే దీవించారు. అయిలాపూర్ గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని రాకేష్ రెడ్డి కోరారు.

## మండలంలో గ్రామసభలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక గ్రామసభలు గురువారం సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామప్రగతి నివేదికను చదివి వినిపించారు. హాసకొత్తూర్, చౌట్‌పల్లి గ్రామసభలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై అనిల్‌రెడ్డి, ఎంపీడీఓ చింతరాజ శ్రీనివాస్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీఓ సదాశివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, సర్పంచ్లు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న వర్ధంతి

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో గురువారం కమ్మర్‌పల్లి గౌడ సంఘం మండల గౌడ యువసేన ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన ఫొటోలు పూలమాలలు వేసి ఘననివాళులర్పించి మాట్లాడారు. బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. అధ్యక్షులు మ ల్యాల సుభాష్‌గౌడ్, మల్యాల నవీన్‌గౌడ్, దూలూరు కిషన్‌గౌడ్, యువజన సభ్యులు భరత్‌గౌడ్, ఉట్నూర్ హరీష్‌గౌడ్, భానుగౌడ్, ప్రనీత్‌గౌడ్, నాగేంద్ర గౌడ్, అశ్రిత్‌గౌడ్, రవితేజగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభ

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన అవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు.దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి,గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి.పరిష్కారించుకోవలని అన్నారు.ప్రజాపలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు.అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వమ్యం కావాలని పిలుపునిచ్చారు.అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ,స్థానిక సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.గ్రామ సభలో భాగంగా,ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు.ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు.

# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

**ప్రజాపక్షం/బోధన్:** పల్లెలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 26, 35వ వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో సభలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ప థకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేహాన్ని చదివి విన్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియచేస్తూ, రాష్ట్ర ప్రగతి సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. పట్టణ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందించడానికి సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతయుతంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వార్డుల అభివృద్ధిపై స్థానికుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ వార్డు సభలలో బోధన్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, కమీషనర్ జాదవ్ కృష్ణ, కార్పొరేటర్ దామోదర్, ఏసీపీ శ్రీనివాస్, ట్రాన్ కో ఏడీఈ ముక్తార్, వివిధ శాఖల అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పల్లెలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యమున్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మోస్రా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో గ్రామసభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సిఎం సందేశాన్ని చదివి వినిపించారు. తమ సమస్యలను ప్రజలు వ్రాతపూర్వకంగా తెలియజేసేందుకు వీలుగా గ్రామసభ వేదిక వద్ద ఫిర్యాదుల బాక్సును అందుబాటులో ఉంచారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను గ్రామసభలో ఒక్కొ పథకం వారిగా పేరుపేర ప్రకటించారు. పంట రుణాల మాఫీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహజ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, సన్నధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా గ్రామంలో లబ్ధి పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముమ్ముందు అమలు చేయనున్న పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందస్తుగానే తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాభివృద్ధిపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించా రు. గ్రామసభలో మోస్రా సర్పంచ్ శ్రీకాంత్, మండల ప్రత్యే కాధికారి రతన్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామకార్యదర్శి శ్రావణ్, వార్డు సభ్యులు, వివిధ వాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు సేవ చేయడం గొప్ప విషయం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు ఎంత చేసిన తక్కువేనని ముప్పాల సత్యనారాయణ అన్నారు. తమ వంతు బాధ్యతగా చిన్నారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్నానన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలకు ముప్పాల సత్యనారాయణ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని దివ్యాంగుల సంక్షేమం కోసం అందజేసి మాట్లాడారు. దివ్యాగుల అభ్యున్నతికి చేస్తున్న స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు తమ వంతు బాధ్యతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని 20 క్వింటాళ్ల ధాన్యాన్ని అందజేవామన్నారు. ఎంతోమంది చిన్నారులు స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న విషయాన్ని చాలా సంవత్సరాలుగా గుర్తిస్తూ వారి అభ్యున్నతి కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయటం జరిగిందన్నారు.సత్యనారాయణ రెడ్డిని ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్ధయ్య సిబ్బంది అభినందించారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం కరత్వాడ గ్రామ పంచాయతీ అవరణలో ప్రజా పాలనప్రగతి ప్రణాళికా (99 రోజుల) కార్యాచరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు అధ్యక్షుతన గ్రామసభ గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనను తసీఉకువచ్చేందుకు 99 రోజుల పాటు ప్రజా పాలన ప్రణాళిక ను తీసుకువచ్చింది అని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశం గ్రామ అభివృద్ధి సంక్షేమ,గ్రామంలో ప్రతి ఇంటికి రేషన్ కార్డు,పెన్షన్‌లు,రైతు భరోసా,వంటి వివిధ పథకాలు అందరికి అందేలా తెలియచేయడం ఈ గ్రామ సభ ఉద్దేశం అని అన్నారు.ఈ ప్రగతి ప్రణాళికా విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ సభల ద్వారా సంక్షేమ ఫలాలు అందుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసీల్దార్ రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ సంతోష్,ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్వాడీ మెడంలు,వార్డు సభ్యులు ద్యాగాల వెంకటరమణ,దేశం భీమాలింగం,ఐకేపీ సీసీ భాస్కర్ గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ దుర్గా వాహిణి ఆధ్వర్యంలో గురువారం వీర హనుమాన్ విజయయాత్ర ఘనంగా నిర్వహించారు. మహిళా సోదరీమణుల సారథ్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్ వాసు, హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మోర్తాడ్ లో సంఘ పీఐసి అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వైస్ ఛైర్మన్ బుచ్చన్న, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పుప్పాల అశోక్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోర్తాడ్ మండల ఎఈఓ లు మోర్తాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శి కాశీరాం, సంఘ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పాలెం, సుంకేట్, వడ్యాట్, దొంపాల్, తిమ్మాపూర్, గాండ్లపేట్, దొన్కల్, ధర్మోరా, శెట్టిపల్లి గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు నిర్వహించారు. సభలకు మండల ప్రత్యేక అధికారి, తిరుమల, ఎంపీఓ శ్రీధర్, మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయిలో పెద్ద సంఖ్యలో అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్, ధర్మోరా, శెట్పల్లి, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాలకు భక్తులకు ఉదయం నుంచే చేరుకొని ప్రత్యేక పూజలు చేసి, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్రలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొనడంతో గ్రామాలు హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి.

## మోర్తాడ్ మండలంలో హనుమాన్ శోభాయాత్రలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గేయాలు ఆలపిస్తూ ఆంజనేయుడికి కొలిచారు. సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాలో హనుమాన్ విగ్రహాలతో భారీ శోభాయాత్రను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రధాన వీధులు గుండా జై హనుమాన్ అనే నినాదాలతో ఈ శోభాయాత్ర కొనసాగింది. మహిళలు మంగళహారాతులతో శోభాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఇందూరు ప్రజలపై శ్రీరామచంద్రుడి, శ్రీ వీర హనుమాన్ యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని, నిజామాబాద్ అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి అన్ని అనుకూలించాలని కోరుకుంటున్నానని అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం హనుమాన్‌జయంతి సందర్భంగా స్థానిక కంతేశ్వర్ నుంచి ఆర్ఆర్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. భరతమాత విగ్రహంతోపాటు, శివాజీ, శివుడు, తదితర రథాలు శోబాయాత్రను అనుసరించాయి. ఈ సందర్భంగా ఇందూరు పట్టణం జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో ఆబాల గోపాలం హనుమాన్ శోబాయత్రలో పాలుపంచుకున్నారు. శోభాయాత్రలో అర్బన్ ఎమ్మెల్యే భక్తులతో కలిసి ర్యాలీని మరింత ఉత్సాహబరితం చేశారు. నగర మేయర్ కె. ఉమారాణి రమేష్ దంపతులు పాల్గొని ప్రజలకు శాంతి సౌబాగ్యాన్ని అందించాలని భగవంతుని వేడుకుని, భక్తులకు ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. శోభాయాత్రలో వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు మజ్జిగ ఫలహారాలు అందించారు. కార్యక్రమంలో హనుమాన్ బక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నలు వీధులు జై హనుమాన్, జై శ్రీరాం నినాదాలతో మారుమోగింది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



**ధర్మపురి :** ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ స్వామివారికి రుద్ర సూక్తం,మన్య సూక్తం,పురుష సూక్తంతో అభిషేకం నిర్వహించారు.గోదావరి తీరాన ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన హనుమాన్ భక్తులతో స్థానిక భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి ఆంజనేయస్వామి దేవాలయాలంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. హనుమాన్ దీక్షా పరులు అధిక సంఖ్యలో క్షేత్రానికి రావడంతో క్షేత్రంలో హనుమాన్ భక్తుల సందడి కనిపించింది. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష పరులు పూజలు నిర్వహించిన అనంతరం తమ దీక్షలను విరమించగా ,మరికొందరు భక్తులు నూతనంగా హనుమాన్ దీక్షను ప్రారంభించారు.స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామన్న ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణ సంఘం సమీపాన గల స్థలంలో వీధి ప్రజల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక రైస్ మిల్ వ్యాపారి అక్కనపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో తమ కుమారులు అక్కనపల్లి సందీప్, శ్వేతన్ లు హనుమాన్ భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు ధర్మపురి క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది.

**మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాశిబాగ్, గోల్ హనుమాన్, స్వయంభూ హనుమాన్, బీడీ కాలనీ, వెల్లుల్ల రోడ్ అభయాస్తాన్, గండి హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నప్రసాదం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు సేవలు అందించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు. బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు,వివిధ పార్టీలకు సంబంధించిన వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అలాగే ఇతర రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొని పలు ఆలయాలను సందర్శించారు. హనుమాన్ దీక్ష పరులు, భక్తులు, ముఖ్యంగా మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

**మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు ఆలయాలకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించగా అర్చకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. స్వామివారి దర్శించుకున్న భక్తులకు హనుమాన్ దీక్ష కమిటీల, గ్రామాభివృద్ధి కమిటీల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామాభివృద్ధి కమిటీల సభ్యులు హనుమాన్ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయాల్లో చిన్న హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అభయాంజనేయ, కోదండ రామాలయం, మార్కండేయ, విద్యానగర్ రామాలయం, మడేలేశ్వర స్వామి, బంజరుదొడ్డి వాడలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాల్లో వేద పండితులు లోక కళ్యాణార్థం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి చిత్ర పటాలను, విగ్రహాలకు ప్రత్యేక ఆలంకరణ నిర్వహించగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేములవాడ:** హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఉదయం సుప్రభాత సేవ, అభిషేకము, అర్చన, స్వామివారి జెండా ఆవిష్కరణ, కార్యక్రమాలు, నిత్య హవనము, బలిహరణ, మధ్యాహ్నం మహానివేదన, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. జయంతి సందర్భంగా స్వామివారిని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్, రీజనల్ జైంట్ కమిషనర్ దేవాదాయ శాఖ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ, వేములవాడ డి.ఎస్.పి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాపరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, బిజెపి నాయకులు ఎర్ర మహేష్, అల్లాడి రమేష్, హనుమాన్ దేవాలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, శ్రీ హనుమాన్ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఉడుతల వెంకన్న, రేనవేషన్ కమిటీ మెంబర్ చేపూరి నాగరాజు, నగారపు శ్రీనివాస్, మైసయ్య సీనియర్ అసిస్టెంట్, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

**సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పెంబట్ల కోనాపూర్ గ్రామంలో చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల విరాట్టుకు సింధూరం లేపనం, జిల్లేడు పూల దండలు, తమలాపాకు, వడ దండలతో చూడముచ్చటగా అలంకరించారు. ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకం, సామూహిక చాలీసా దండకం పారాయణం, తీర్థ ప్రసాదాలు నిర్వహించి అనంతరం కొండగట్టుకు ఇరుముడి కట్టుకుని అంజన్న స్వాములు ఆట పాటలతో డిజె చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ స్వాములు అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారిని సాగనంపారు. పెంబట్ల హనుమాన్ గుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వడ్లూరి అనూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, సర్పంచ్ కొలపాక రాధ రాజు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, హనుమాన్ టెంపుల్ అర్చకులు గోవర్ధన్ శర్మ, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, యువకులు, మహిళలు, అంజన్న దీక్షా స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**పెగడపల్లి :** మండల పరిధిలోని పెగడపల్లి, బతికపల్లి మరియు వెంగలాయిపేట గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని పెగడపల్లి లోని శివ మార్కండేయ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, నోములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. భక్తుల జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో గ్రామాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

**మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఆంజనేయస్వామి దేవస్థానం భక్తజనంతోపరవశించింది. బుదవారం నుంచి ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హనుమాన్ జయంతి రోజైన గురువారం కొండగట్టు కు ఉమ్మడి కరీంనగర్, ఆధిలాబాద్, నిజామాబాద్,ఖమ్మం,వరంగల్ ప్రాంతాల నుంచి కాలినడకన,వాహనాల ద్వారా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. హనుమాన్ జయంతి సందర్భంగా స్వామీ వారిని పల,పంచామృతాలు,108 రకాల పండ్లతో అలంకరించారు.హనుమాన్ జయంతి రోజు మాల విరమణ, మాల ధారణ చేసిన విజయం కలుగుతుందని చార్యులు కపిందీర్ తెలిపారు.

**తప్పని ట్రాఫిక్ అవస్థలు :** వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కొండపైన గల వై జంక్షన్ వద్ద కొంతసేపు ట్రాఫిక్ నిలిచి పోయింది.ధర్మసత్రం ముందు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసినా పూర్తిస్థా యిలో సిబ్బందిని నియమించక పోవ డంతో ప్రసాదం కొనుగోలు కోసం భక్తులు ఇబ్బంది పడ్డారు.ఈవో కార్యలయం భవనం ముందు భక్తులు సేద తీరాడానికి వేసిన చలువ పందిరిలో అధికారుల వాహనాల పార్కింగ్కే సరిపోయింది.

## నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలపై, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ అన్నారు. గురువారం పిడిఎస్‌యు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అద్యక్షులు కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు సిబిఎస్ఈ, ఇంటర్నేషనల్, ఒలంపియాడ్, టెక్, డిజి లాంటి తోక పేర్లతో, ఐఐటి, నీట్, జేఈఈ లాంటి మభ్యపెడుతు, తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. జిల్లాలో జివో నెంబరు 01,100, విద్యా హక్కు చట్టం ఎక్కడా కూడా అమలు కావడం లేదన్నారు. లక్షలరూపాయల ఫీజు తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేయడం దారుణమన్నారు. డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటి ఛైర్మన్‌గా ఉన్న జిల్లాకలెక్టర్ ఫీజులను ఎందుకు నియంత్రించట్లేదన్నారు. గుర్తింపులేని పాఠశాలలను మూసి వేయించాలని కోరారు. కొన్ని పాఠశాలలు ఒక పేరు మీదగుర్తింపు పొంది, మరొకపేరు మీద పాఠశాలలు నడుస్తున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు పూర్తి వివరాలు, వాటి ఫీజులను బహిర్గత పరిచి తల్లిదండ్రులకు విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## చేపూర్ పల్లె గ్రామాల్లో గ్రామసభలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక ప్రజాపాలనలో మండలంలోని పల్లె(హరిపూర్) చేపూర్ గ్రామాల్లో గురువారం గ్రామసర్పంచ్ సారంగి శాంతికుమార్ అధ్యక్షతన పల్లె సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అధ్యక్షతల గ్రామసభలు నిర్వహించారు. చేపూర్‌కు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్కం ప్రభాకర్, పల్లె గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఏఈ నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా ప్రజలలో ఎలాంటి సమస్యలున్నాయని గ్రామసభలో అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి ముందు రాష్ట్ర గీతాలాపాన సిఎం రేవంత్‌రెడ్డి పంపిన వీడియో సందేశం గ్రామసభలు ప్రజలకు వినిపించారు. ప్రభుత్వ రైతు బీమా రైతు రుణమాఫీ రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు సన్నబియ్యం మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ గృహాలు, వడ్డీ లేని రుణాలు, సౌరవిద్యుత్ పోషకాహారం పర్యావరణం యువత క్రీడలు వంటిపై అవగాహన కల్పించారు. గంగాధర్, సుధాకర్, గణేష్ పాల్గొన్నారు.



## బాపునగర్‌లో చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామంలో బోధన్ నిజామాబాద్ ప్రధాన రహధారిపై గ్రామ పంచాయతీ వద్ద గురువారం చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మేరకు బాపునగర్ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని స్థానిక సర్పంచ్, నగునూరి అనురాధ రాజశేఖర్, సెక్రెటరీ పద్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత అధికామవుతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాత, రంగమ్మ, లలిత, రాజశేఖర్, కిరణ్, రాజు కుమార్, దానయ్య, శంకర్, రాజు, సిబ్బంది రాజయ్య, సింహాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాణాకలాన్‌లో....

ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో ప్రధాన రహదారిపై గురువారం చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్తానిక సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు.